## సత్ఫలితాలిస్తున్న శుక్రవారం సభ: కలెక్టర్ పమేలా





మెయిన్‌లో



# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 29 మార్చి , 2025 | పేజీలు :08


# సమాజ భద్రత మీ బాధ్యత..

**మీ ఆరోగ్య రక్షణకూ తీసుకోవాలి జాగ్రత్త..**
**మీరు బాగుంటేనే..**
**సమాజం భద్రంగా ఉంటుంది. జిల్లా ఎస్పి**



**ప్రజాపక్షం /నిర్మల్ టౌన్:**ప్రజల శాంతి భద్రతలు కాపాడ టంలో,నిరంతర ప్రజా క్షేమ కోసం పాటు పడటం లో జిల్లా పోలీసు లు బాధ్యతలు నిర్వహిస్తుంటారు.ఎండనక,వాననక నిరంతరం సొంత కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వక పోయిన గాని ప్రజల శాంతి భద్రతల కోసం ఎల్లా వేళల బాధ్యతలు నిర్వహిస్తుంటే వారి ఆరోగ్యం పాడవుతుంది.గ్రహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో గల వైద్యుల తో మాట్లాడి స్వయంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో పోలీసులకు ఉచితంగా మెడికల్ టెస్టు లు కోసం క్యాంప్ ను జిల్లా ప్రభుత్వ జనరల ఆసుపత్రి లో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో జిల్లా లోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది.వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత సంబంధిత డాక్టర్ల కు చూపించి తగిన మందులు ఇప్పించటం జరిగింది.ఇట్టి పరీక్షలు,వైద్య సేవలు ఒక నెల రోజులపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్విరామంగా జరపటం లో విశేష కృషి చేసిన డాక్టర్లకు,ఆసుపత్రి ల్యాబ్ సిబ్బందిలకు,పోలీస్ సిబ్బందికి శుక్రవారం రోజు నిర్మల్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించారు.వీరందరూ బాధ్యతలకు ఆటంకం కలుగకుండా జిల్లా పోలీస్ సిబ్బందికి వైద్య సేవలందించటం చాలా హర్షణీయం అని జిల్లా ఎస్పీ ప్రశంసించారు.జిల్లా ప్రజల శాంతి భద్రత లు చూడటంలో పోలీస్ సిబ్బంది.ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరు.జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బవందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ ల తరుపున ధన్యవాదాలు తెలిపారు.పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలిసి పని చేయాలని కోరారు.ఈ పరీక్షల అనంతరం సిబ్బంది వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని సిబ్బంది అంతా చాలా అనందంగా ఉన్నారు.ఇట్టి కార్యక్రమంలో అవినాష్ కుమార్,ఐపిఎస్,రాజేష్ మీన ఐపిఎస్,ఏ.ఓ యూనస్ అలి,ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి,ప్రేమ్ కుమార్,ప్రవీణ్ కుమార్,కృష్ణ,సమ్మయ్య,ఆర్ఐలు రాం.నిరంజన్,శేఖర్,రామకృష్ణ రమేష్,ఎస్ఐ లు ఆర్ఎస్ఐలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోళ్లలో
# అప్రమత్తంగా ఉండాలి



**రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి**
**డిఆర్‌డిఎ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**జిల్లాలోని ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 49 నుంచి 150కి పెంచుతున్నామని తెలిపారు. కొనుగోళ్ల పట్ల ఏపిఎంలు, సెంటర్ ఇంచార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఏఈవోలు, ఏపిఎంలు, సెంటర్ ఇంచార్జిలకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలన్నారు. ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు తెలియజేసే బ్యానర్‌ని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేయాలన్నారు. బ్యాంకు లింకేజీ రుణాల నివేదిక ప్రతి రోజు పంపించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించిన క్రైమ్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రానున్న విద్యాసంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం సిద్ధం చేసే అంశాన్ని చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీధర్, అడిషనల్ డిఆర్డీవో సునీత, డిపిఎంలు ప్రవీణ్, తిరుపతి, స్త్రీనిధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని
## దళారులకు అమ్మి మోసపోవద్దు:పోచారం

**ప్రజాపక్షం/ బాన్సువాడ :** రైతులు తాము పండించి న పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చే సిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లోని మైలారం, తిమ్మాపూర్, బీర్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ...రైతుల సంక్షేమంకో సం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏ ర్పాటు చేసి, ఇచ్చిన మాట ప్రకారం ప్రభు త్వ నిబంధనలకు లో బడి ఉన్న సన్నరకం ధాన్యానికి రైతులకు ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ. 500 బోనస్ కల్పించడం జరుగుతు ఒదన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, కామన్ గ్రేడ్ 2300 రూపాయలకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మార్కెట్ కమిటి చైర్మన్‌దుర్గం శ్యామల, వైస్ చైర్మన్ యామ రాములు, పార్టీ మండల అధ్యక్షులు బోయిని శ ంకర్, నాయకులు మియాపురం శశికాంత్, శ్రీనివాస్, ఆరిఫ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరువు కోసం ప్రాణం తీశాడు



17 ఏళ్ల సాయికుమార్ గౌడ్ అనే యువకుడు తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో,అదే గ్రామానికి చెందిన ఓ యువతి తండ్రి సదయ్య గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు.


వివరాలు మెయిన్‌లో

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర




ప్రజాపక్షం/చొప్పదండి:చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించ తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా కాంగ్రెస్ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి గడపకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూనే దేశాన్ని ముక్కలు చేయాలన్న బిజెపి ఆలోచన విధానాన్ని, దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఇట్టి పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/చొప్పదండి;చొప్పదండి క్యాంపు కార్యాలయంలో మండలంలోని 81 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్‌కుమార్,రెవెన్యూ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు మధ్యలో గుంత.. వాహనదారులకు చింత



ప్రజాపక్షం/చొప్పదండి:ప్రమాదాలు జరిగితే హడావుడిగా స్పందించే అధికారులు వాటి నివారణకు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదం అని అధికారులకు తెలిసినప్పటికీ బాధ్యతలను విస్మరిస్తున్నారు. ఈ విషయమై స్థానిక బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పట్ట ఉపాధ్యక్షుడు జిట్ట కుమార్ మాట్లాడుతూ చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోగల మహమ్మద్ రఫీ, శ్రీగాద గట్టయ్య ఇంటి దగ్గర పెద్ద గుంత ఏర్పడి ప్రమాదంగా మారిందని తెలిపారు. ఆ గుంతలో నామమాత్రంగా మట్టితో నింపారని, రాత్రి సమయంలో ప్రయాణించే వాహనదారులకు మూల మలుపు దగ్గర ఉన్న గుంత కనబడకుండా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో గుంత దగ్గరకు వచ్చేవరకు వాహనదారులు గమనించకపోవడం ఒక్కసారిగా ఆ గుంతలో పడే ప్రమాదం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి శాశ్వతంగా ఈ సమస్యను పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

### ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు

# మంత్రి పదవి కేటాయించాలి



ప్రజాపక్షం/గొల్లపల్లి : తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కు మంత్రి పదవి కేటాయించాలని ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇస్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ ,గొల్లపల్లి అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు చెవుల మద్ది విక్రం ప్రభుత్వాన్ని కోరారు .శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 20 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నో వ్యాయప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ ధర్మపురి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన నాయకుడు ఎమ్మెల్యే లక్ష్మ ణ్ కుమార్ అని అన్నారు .ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పి చైర్మన్ గా ,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవులు చేపట్టి నిబంధన క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి నాయకుడిగా గుర్తింపు పొంది 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని గతంలో ఉన్న అధికార పార్టీ మానసికంగా ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన ని ఖర్షగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడిన గొప్ప నాయకుడు లక్ష్మ ణ్ కుమార్ అని అభివర్ణించారు . దాదాపు ధర్మపురి నియోజక వర్గం ఏర్పడి 20 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి ధర్మపురి గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరగ రాశాడన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనంగా ఉన్న ఎమ్మెల్యే లక్ష్మ ణ్ కుమార్ కు మంత్రి పదవిని కట్టబెట్టి ధర్మపురి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలనిఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గె, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ,తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిర్ర గంగాధర్ ,గొల్లపల్లి అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు చెవుల మద్ది విక్రమ్ లు పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో రోబోటిక్ వర్క్‌షాప్



ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లోపాఠశాలలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించే మరియు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక రోబోటిక్ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోబోటిక్స్ ఫిలాసఫీలు, ప్రాథమిక సర్క్యూట్‌ల తయారీ, ప్రోగ్రామింగ్ మరియు ఆవిష్కరణల పై సమగ్ర అవగాహన పొందారు. ఈ సందర్భంగా 6 వ తరగతి విద్యార్థినిదివిజ మాట్లాడుతూ తను నేర్చుకున్నది వివరించడం జరిగింది.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో విద్యార్థులు రోబోట్లను నిర్మించడం, వాటిని ప్రోగ్రామ్ చేయడం మరియు వివిధ పనులను చేయించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక ఆసక్తిని ప్రోత్సహించి, భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సన్నద్ధం చేయడంలో ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు నేటి యువతకు అత్యంత ముఖ్యమైనవి. ఈ వర్క్‌షాప్ ద్వారా మా విద్యార్థులకు రాబోయే టెక్నాలజీ మార్పులను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించడం సంతోషకరం. రోబోటిక్స్‌లో ప్రావీణ్యత సాధించడం వల్ల భవిష్యత్తులో పరిశ్రమలలో మంచి అవకాశాలు లభిస్తాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పాఠశాల మరియు టీచర్లు ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు విస్తృతంగా హాజరయ్యారు.

## రంజాన్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:రంజాన్ పర్వదినని పురస్కరించుకుని శనివారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ చందపల్లి రోడ్ లో గల ఈద్గా ప్రార్థన స్థలంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు ఈద్గా వద్ద శానిటేషన్ పనులు పూర్తి కావస్తున్నాయని పండుగ రోజు ఈద్గా వద్ద మున్సిపల్ నుండి శానిటేషన్, త్రాగునీరు ఇతరత్రా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అలాగే హిందు పండుగ అయినటువంటి ఉగాది పండుగ ఆదివారం రోజున ఉన్నందున ముస్లిం సోదరులు మరియు హిందు సోదరులు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ముందస్తుగా పెద్దపల్లి పట్టణ ప్రజలకు మున్సిపల్ తరుపున ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,మాజీ కౌన్సిలర్ షాహీధ సబీర్ ఖాన్,సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పాల్గొన్నారు.



**డబుల్ బెడ్ రూమ్ పనులు త్వరగా పూర్తి చేయాలి :** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి, రాంపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, తాగునీటి వాటర్ ట్యాంకులు, మురికి కాలువలు ఇతరత్రా పనులు పూర్తికావస్తున్నాయని ఇంకా పనులు ఏమైనా ఉంటే మిగిలిన పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి టౌన్ ఎఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాముడు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుందరగిరిలో శ్రీవారి పరకామణి లెక్కింపు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సుందరగిరి దేవాలయంలో శుక్రవారం రోజున హుండి (పరకామణి) లెక్కింపును దేవాలయ కార్యనిర్వహణ అధికారి కొండపతిని రాజు కుమార్, కరీంనగర్ సహాయ కమిషనర్ కార్యాలయం నుంచి పరిశీలకుడు శ్రీనివాస్‌ల ఆద్వర్యంలో నిర్వహించారు. ఏడు నెలలుగా భక్తులు వేసిన హుండి ఆదాయం రూ.1లక్ష40వేల 1562 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత ఆలయ అర్చకులు శేషం నరసింహాచార్యులు, నవీన్ కుమార్ ఆచార్యులు, రాజరాజేశ్వర సమితి వేములవాడ సభ్యుడు, సెక్రటరీ వి.లత, ఉషారాణి, సంధ్యారాణి, రమాదేవి, సరోజన, స్వరూప, శైలజ, మల్లవ్వ, సరోజన, స్వరూప, శైలజ, మల్లవ్వ, రమాదేవి,సుజాత, మంగ తదితరులున్నారు.

## ప్రజలంతా భిన్నత్వంలో ఏకత్వంలా ఉండాలి

### హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్

ప్రజాపక్షం/హుజురాబాద్:భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని దేశంలోని విభిన్న కులాలు, మతాల వారు రాబోయే పండుగలు అన్ని కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకమైన వాతావరణంలో జరుపుకోవాలని హుజురాబాద్‌ఎసిపి శ్రీనివాస్ జి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. రాబోయే ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, పండుగలు ప్రజలంతా కలిసి మెలిసి జరుపుకోవాలని అన్నారు. పండగల సమయంలో పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. పండగల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పలు ప్రాంతాలలో పోలీస పహారా కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, పీస్ కమిటీ సభ్యులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీతో పంట నష్టపోతున్నామని రైతు కుటుంబం ఆవేదన

ప్రజాపక్షం/చిగురుమామిడి:గ్రామంలోని మురుగునీరుతో పాటు ప్లాస్టిక్ కవర్లు, పగిలిన సీసాలు డ్రైనేజీ ద్వారా తమ పంట పొలాల్లోకి వస్తుండడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన రైతు జెట్టి సమ్మయ్య సరోజన దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం బాదిత రైతులు జెట్టి సమ్మయ్య సరోజనలు విలేకరులతో మాట్లాడుతూ చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రి పక్కన 1492/1, 1493,1494 సర్వే నెంబర్లలో తమకు ఒక ఎకరం 38 గుంటల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. అట్టి పొలంలోకి చిగురుమామిడి గ్రామానికి సంబంధించిన మురికి కాలువతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి వ్యర్థాలు మురుగునీరు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, మరుగుదొడ్ల నుంచి వచ్చే నీళ్లతో తమ పంట రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పగిలిన సీసాలు పంట పొలాలకు రావడంతో కూలీలు ఎవరూ రావడం లేదని, పంట కోసేందుకు హార్వెస్టర్లు రావడం లేదని కన్నీరు మున్నీరుగా విలపించారు. తమకున్న కొద్దిపాటి పొలంలో పంట పండించుకోవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నామని, మురికి కాల్వ ద్వారా దాపు 30 గుంటల పొలంలో ఎలాంటి పంట పండించుకోలేక తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ ద్వారా వచ్చే నీటితో తమ వ్యవసాయ బావి కూలిందని, డ్రైనేజీ ద్వారా వచ్చే ప్లాస్టిక్ కవర్లను తిని దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే ఆవు మృత్యువాత పడిందని రైతులు వివరించారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి డ్రైనేజీ ద్వారా మురుగు నీరు తమ పంట పొలంలోకి రాకుండా చూడాలని వేడుకుంటున్నారు.

## స్థానిక ఎన్నికలలో మహిళల సత్తా చూపిస్తాం..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళల సత్తా ఏంటో చేపిస్తామని జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటామని ఎల్లారెడ్డిపేట బీజేపి మహిళామోర్చా జిల్లా అద్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,మండల మోర్చా దాసరిపూర్ణిమ అన్నారు. శుక్రవారం రాచర్ల గొల్లపల్లిలో చెన్నమమనేని వికాసరావు సతీమణి దీప,జొన్నకంటి తేజశ్రీని బీజేపి పార్టీలోకి ఆహ్వానించారు.స్థానిక ఎన్నికలకు ప్రధాని నరేంద్రమోడి 33 శాతం కల్పించారని దేశానికి మహిళల సామర్థ్యం ఎంతో గుర్తించారని అన్నారు.తమకు ఆహ్వానించిన కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్‌కు,రాజన్న సిరిసిల్లా జిల్లా అద్యక్షులు రెడ్డబోయిన గోపి,మండలద్యక్షులు పొన్నాలతిరుపతిరెడ్డికి నూతనంగా చేరిన కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాప్రదానకార్యదర్శి హరిష,మాదవి, రజిత,జ్యోతి, లహరి ఉన్నారు.

## మహిళల సమస్యలకు శుక్రవారం సభ



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మహిళల సమస్యలు పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే శుక్రవారం సభ అని డాక్టర్ శ్వేత, డాక్టర్ శ్రావణ్ కుమార్‌లు అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ముత్తారం, కన్నాపూర్, మొలంగూర్ గ్రామాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ల ఆద్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గర్బిణీ మహిళలు భోజనంలో అన్ని పోషక పధార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. మహిళలకు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ముందుగా ఉగాది సంబరాలు జరుపుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీసూపర్‌వైజర్లుఅరుణ,పద్మ,హెల్త్ సూపర్‌వైజర్ సరోజన ఎఎన్‌ఎంలు , అంగన్ వాడీటీచర్లు,ఆశాలు, తల్లులు పాల్గొన్నా రు.

## దేవాలయ చైర్మన్‌గా చిట్టిమల్ల కొండయ్య ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్‌లోని సాయినగర్‌లో గల విజయగణపతి సాయి బాబా మందిరంకు వ్యవస్థాపక చైర్మన్‌గా చిట్టిమల్ల కొండయ్య శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంధర్బంగా పలువురు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల ప్రశాంత్, కాసనగొట్టు శ్రీధర్ కుమార్, ఓదెల రాకేష్ కుమార్, గాలిపల్లి రాజేష్, కైలాస్ కిషోర్ తదితరులున్నారు.

## గంగిపల్లి గ్రామ వాస్తవ్యునికి డాక్టరేట్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్‌పై పరిశోధనకు గాను కుడికాల సదానందంకి శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి.సురేష్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం.సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ గ్రీన్ సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ అనే శీర్షికతో పరిశోధన చేసినందుకు గాను సదానందంకు డాక్టరేట్ ప్రధానం చేశారు. మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఈ మధ్యకాలంలోనే గురుకుల జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించి తన చిరకాల వాంఛ అయిన పిహెచ్‌డి పట్టాను పొంది నందుఉ చాలా సంతోషంగా ఉందని కుడికాల సదానందం అభిప్రాయపడ్డారు.

# ఏప్రిల్ 2న ఢిల్లీలో బిసిల పోరుగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**హలో బిసి ఛలో ఢిల్లీ.. మేమెంతో మాకంత అనే నినాదంతో ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జనకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్‌లు పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ చౌక్‌లో బిసిల పోరు గర్జన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2న ఢిల్లీల్లో జరిగే బిసిల పోరుగర్జన దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్లు 42 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద లక్షలాది మందితో బిసిల పోరుగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రిజర్వేషన్లు ఎవరికి ఇచ్చే బిక్షం కాదు.. బిసిల సామాజిక హక్కు అని తెలిపారు. నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టలేదని, కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచలేదని, చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించలేదన్నారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించలేదన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించలేకపోయిందన్నారు. జాతి జనగణన, బిసి కులగణన చేపట్టలేదని వాపోయారు. పేరుకు మాత్రమే బిసి ప్రధానిగా బి లకు అన్యాయం చేస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న ఘ న చరిత్ర వారికి మాత్రమే దక్కుతుందన్నారు. బిసి పోరుగర్జనకు బిసి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కో రా రు.కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెం ట్ రాచమల్ల రాజు, బిసి విధ్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు , బిసి సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులున్నా రు.

## ఫ్యాక్స్ చైర్మన్ భావోద్వేగం



**ప్రజాపక్షం / చందుర్తి:**తనకున్న రాజకీయ అనుభవంతో రైతులకు ఎంతో చేయాలకున్న కొంత మంది పాలక వర్గ సభ్యులు సహకరించకపోవడం తో ఏమి చేయలేక పోయానని చందుర్తి ఫాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ భావోద్వేగం చెందారు.మండల కేంద్రం లోని ప్రాథమిక రైతు సహకార పరపతి సంఘం ఆవరణలో శుక్రవారం మండల రైతులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా కొద్ది మంది రైతులు మాత్రమే హాజరయ్యారు.సంఘం అధికారులు, పాలకవర్గ సభ్యులు రైతులకు సమాచారం అందించడం లో విఫలమయ్యారని అందుకే రైతులు పెద్ద ఎత్తున హాజరవ్వలేక పోయారని రైతులు విమర్శించారు.గత సీఇవో చేసిన అవినీతితో సంఘం ప్రతిష్ట దెబ్బతిన్నదని, రైతులకోసం ఏర్పాటు చేసిన సంఘం రైతులకు సహకారం అందించలేని దీన స్థితికి దిగజారిందని మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య దుయ్యబట్టారు.సీఇవో ఉద్యోగ భద్రత కోసమే మొదటి సారిగా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. గత సీఇవో అవినీతి వల్ల చాల మంది రైతులు ఋణ మాఫీ అవ్వక నష్టపోయారని,అలా నష్టపోయిన రైతులను బ్యాంకు ద్వారా ఆదుకోవాలని కోరారు.రైతులకు పంట అప్పు ఇవ్వడానికి నానా ఇబ్బందులు పెట్టె బ్యాంకర్లు , రైతు లేకుండానే ఒక్కో క్కరికి రెండు ఖాతలు ఎలా తీశారంటు బీజేపి నాయకులు మార్త సత్తయ్య నిలదీశారు.పాలక వర్గం , అధికారుల తప్పు వల్ల నష్టపోయిన రైతులకు భరోసా ఎవరని,ఆ అప్పు ఎవరు కడతారంటు రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.సంఘం లో ఇంత అవినీతి జరుగుతుంటే పాలక వర్గ సభ్యులు ఏం చేస్తున్నారని బిఆర్‌ఎస్ నాయకులు బైరగోని రమేష్ ప్రశ్నించారు.రైతుల సంఘం లో ఇంతటి కుంభకోణం జరగడం దురదృష్టకరమని పూర్తి స్థాయిలో విచారణ చేసి దీంట్లో ఎంత మంది హస్తం ఉందో నిగ్గుతేల్చాలని అన్నారు.ప్రతిసారి లాగే ఈసారి ధాన్యం కొనుగోళ్ళు సొసైటీకి ఇవ్వాలని తీర్మాణం చేయాలని ఫాక్స్ డైరెక్టర్ అంచె శ్రీహరి రెడ్డి కోరా రు.సొసైటీలో జరిగిన అక్రమాలు కంప్యూటీకరణకు ము oదు జరిగినవేనని,ప్రస్తుతం అన్ని సజావుగా జరుగుతున్నాయని సిఇఒ శ్రీవర్దన్ అన్నారు.మరో పది రోజుల్లో 51 ఎంక్వైరి రిపోర్ట్స్ వస్తాయని అవి రాగానే వ్యక్తిగత రుణా లు ఉన్న వారికి నోటీసులు ఇచ్చి రుణాలు వసూలు చేస్తామని చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు.ఇక ముందు ఎలా oటి అవకతవకలు జరగకుండా చూస్తామని హామి ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మొగిలి రవి,నేవూరి శంకర్,ఎఒఅనూష ,బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం / రుద్రంగి :**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా నూతన ఎస్‌పి మహేష్ బి గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీం, లాక్ అప్, తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్‌లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్ తదితర రికార్డ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసులు నిబద్దతతో విధులు నిర్వహిస్తు ప్రజా సేవకు అంకితం కావాలని ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలని విలేజ్ పోలీస్ అధికారి నిత్యం తనకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని పాత నేరస్తులపై నిఘా పెట్టాలని, సస్పెక్ట్, రౌడీ షీట్స్ మీద నిఘా ఉంచాలన్నారు. గ్రామీణ ప్రజలకు పోలీస్ మీ కోసం కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, నకిలీ గల్ఫ్ ఏజెంట్లు, షిటీం, డయల్ 100 సిసి కెమెరాల ఉపయోగం తదితర అంశాల మీద అవగాహన కల్పించాలన్నారు. ఎస్‌పి వెంట సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి కో ఆర్డినేటర్ జిల్లా ఇంచార్జీ మహమ్మద్ అవేజ్ మండల ఇంచార్జీ గడ్డం నర్సయ్య హజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ అవేజ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక అయి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ఎఐసిసి పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యకర్త పాదయాత్రలో పాల్గొని దేశ స్వాతంత్ర్యం కోసం రాజ్యాంగ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ బిజెపి విభజన రాజకీయాలను ఎండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి,ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శులు చందనగిరి గోపాల్, గొట్టే రుక్మిణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి:**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో శుక్రవారం ఎమ్మెల్యే సత్యం పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నిజానపురం చందు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, అధికారులు, మాజీ కౌన్సిలర్ పెరుమాండ్ల గంగయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్యాక్స్ 74వ వార్షిక సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ 74వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సంఘ కార్యాలయంలో ముమ్మడి లక్ష్మణాచారి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో 2023 24 సంవత్సరం వార్షిక నివేదికలను సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి ప్రవేశపెట్టగా సంఘ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ సంధర్బంగా పర్సన్ ఇంచార్జి లక్ష్మణాచారి మాట్లాడుతూ చొప్పదండి సంఘం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మంచి పేరు సంపాదించుకుందని, అభివృద్ధికి విశేష కృషి చేసిన గత పాలకవర్గాలకు, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన రైతులక, అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. 2023 24 సంవత్సరానికి గాను రైతులకు వారి వాటాధనంపై 10 శాతం డివిడెండ్ రైతుల ఖాతాలకు జమ చేశారు. అదేవిధంగా సొసైటీ సిబ్బందికి ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వడానికి తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనా రెడ్డి, మాజీ డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, బండారి మల్లయ్య, సత్తు నర్సయ్య, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## క్రీడా సాంస్కృతిక దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న రూరల్ ఎసిపి శుభం ప్రకాష్

**ప్రజాపక్షం/చొప్పదండి;**చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ స్కూల్‌లో స్పోర్ట్స్ డే అండ్ కల్చరల్ డే నిర్వహించారు. ముఖ్య అతిధిగా కరీంనగర్ రూరల్ ఏసిపి ఎన్.శుభం ప్రకాష్, చొప్పదండి సిఐ కె.ప్రకాష్ గౌడ్, ఎస్సై సురేందర్‌లు పాల్గొన్నారు. ఏసిపి ఎన్.శుభం ప్రకాష్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాలీబాల్ మ్యాచ్ ప్రారంభించి విధ్యార్థులతో కలిసి కాసేపు ఆడారు. అనంతరం విధ్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోటీలలో గెలుపొందిన విధ్యార్థులకు షీల్డు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం విధ్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.మంగతాయారు. వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి, నవోదయ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :**అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ మంచిర్యాల చైర్మన్ గుర్రాల శ్రీధర్ జన్మదినం సందర్బంగా పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్ హమామన్ దేవాలయం లో శుక్రవారం పోలుదాసరి వెంకటేష్, మబ్బు విజయ్ ఆధ్వర్యంలో 500 మంది హనుమాన్ మాల దారులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గుర్రాల సురేష్, హనుమాన్ దేవాలయ ఉత్సవ కమిటీ మెంబర్ జీవన్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల విశ్వావసూ నూతన తెలుగు సంవత్సర పంచాంగం ఆవిష్కరణ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారధి శర్మ, ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, గౌరవ అధ్యక్షులు మరింగంటి కొండమాచార్యులు, ఉపాధ్యాక్షులు బిట్కూరి గోపాలచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల రవికుమార్, ప్రచార కార్యదర్శి చర్లపల్లి సీతారామ శర్మ, నవీన్, మురళి, లక్ష్మి కాంత శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఉత్సవాల పనుల పరిశీలన

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయం నందు చేపట్టిన వివిధ పనులను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత శుక్రవారం పరిశీలించారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. జగిత్యాల ఆర్డీవో, ఆలయ ఇవో శ్రీకాంతరావు, తహసీల్దార్ మునీందర్, పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికురాలి మృతి

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు మ్యాక దేవమ్మ అనారోగ్యంతో గురువారం అర్ధరాత్రి మృతి చెందింది. మల్యాల మేజర్ గ్రామ పంచాయితీలో దేవమ్మ గత 20 ఏండ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా సేవలు అందిస్తుంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో సేవలు అందించిందని, అనుభవం కలిగిన కార్మికురాలు మృతిపట్ల గ్రామపంచాయితీ ఇవో, సిబ్బంది, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 7గురు విద్యార్థులు గైర్హాజరు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జగిత్యాల జిల్లాలో జరుగుచున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చ్2025లో భాగంగా ఐదవ రోజు భౌతిక శాస్త్రం పరీక్షకు 7గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. జిల్లా కేంద్రంలో మొత్తం 1,1855 విద్యార్థులకు గాను 11848 విద్యార్థులు హాజరయ్యినారని, రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.94శాతం సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించిన 02 పరీక్ష కేంద్రాలలో 155 విద్యార్థులకు 141 మంది విద్యార్థులు హాజరైనారని తెలిపారు. ప్లయింగ్ స్క్వాడ్ 16 పరీక్ష కేంద్రాలను సందర్శించినట్లు తెలుపడం జరిగింది.

## కొండగట్టులో కొబ్బరి ముక్కల టెండర్ ఖరారు

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ముత్యం పేట ఆంజనేయస్వామి దేవస్థానం కార్యాలయంలో శుక్రవారం 20252026 ఒక సంవత్సర కాలమునకు కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను హక్కునకు ఇటెండర్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలంనకు 3వ సారి టెండర్ నిర్వహించగా సీల్డ్ టెండర్ నందు హెచ్చు పాటగా నిలిచిన 91 లక్షల 16 వేల 6 వందల 66 రూపాయలకు కోట్ చేశారు. ఇట్టిపాట సబబుగా భావించిపాటను చేబార్ చేసినట్లు ఈవో శ్రీకాంతరావు తెలిపారు

## క్రీడాకారులకు అండగా ప్రభుత్వం

**ప్రజాపక్షం / ధర్మపురి :** తెలంగాణలోని ప్రతిభ కలిగిన ప్రతి క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి అవసరమైన ప్రోత్సాహం అందిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన భూక్య శ్రావణి పవర్ లిఫ్టింగ్ 52 కేజీల విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనా సందర్భంగా శుక్రవారం విప్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రావణిని సన్మానించి అభినందం

# ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గోవిందుపల్లిలో గల శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్ట తను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని ,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరదన్,ఆర్ఐ జీవన్, అనూష, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ చిత్రు, ఎఎంసి చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, రేవెల్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, తిరుపతి రెడ్డి, శైలేందర్ రెడ్డి, నేరెళ్ల మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుకు అన్నిరకాల నేలల అనుకూలం

### వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం కల్లెడ పిఎసిఎస్ పరిధిలోని రైతులకి వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్, కల్లెడ పిఎసిఎస్ చైర్మెన్ సందీప్ రావు ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుకు అన్నిరకాల నేలలు అనుకూలం, ఆయిల్ పామ్ సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి, ఆయిల్ పామ్ సాగుకు చీడ, పీడల బెడద చాలా తక్కువ, కోతులు ద్వారా ఈ పంటకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలుగా వరి, చెరకు తప్ప మిగిలిన అన్ని పంటలు పండించవచ్చును. ఒక్కసారి ఆయిల్ పామ్ తోట నాటితే 30 సంవత్సరాల వరకు ప్రతి నెల ఆదాయం పొందవచ్చు. త్రిభుజాకార పద్ధతిలో ఎకరానికి 57 మొక్కలు నాటాలి. ఒక మొక్క ఖరీదు 193 రూపాయలు, దానిలో 173 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. రైతు తన వాటాగా ఒక మొక్కకి 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. డ్రిప్ ఇరిగేషన్ కి కూడా రైతు మొత్తం భూమిని బట్టి 80% నుంచి 90% శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. ఎకరానికి 4200 రూ చొప్పున ఎన్ని ఎకరాలు పంట పండిస్తే అన్ని ఎకరాలకు 4 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుంది. ఆయిల్ పామ్ పంట పెట్టాలి అనుకునే రైతులు ఎకరానికి 1140 రూపాయలు చొప్పున డిహెచ్ఎస్ఓ జగిత్యాల పేరు మీద డి.డి తీసి మీ సంబధిత ఏఇఓ ఇవ్వగలరు అని మనవి.ఈ కార్యక్రమంలో కల్లెడ పి.ఎ.సి.ఎస్ చైర్మెన్ సందీప్ రావు, ఏఇఓ రవళి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి ప్రయత్నించిన నిందితుడికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతె గ్రామానికి చెందిన రైతు అనిల్ జనవరి 3వ తేదీన పొలం పనుల గురించి ఉదయం వెళ్లగా పొలం దగ్గర గుర్తుతెలియని వ్యక్తి వ్యవసాయ మోటార్ దొంగిలిస్తున్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి పట్టుకోవడానికి ప్రయత్నించగా, నిందితుడు అనిల్‌ను గాయపరిచి తప్పించుకునేందుకు ప్రయత్నించడంతో చుట్టుపక్కల పొలంలో పనిచేస్తున్నవారు గమనించి పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వ్యవసాయ మోటార్ దొంగతనానికి ప్రయత్నించడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన జగిత్యాల రూరల్ ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి వ్యవసాయమోటర్ దొంగలించిన నిందితుడు ఫిరాజ్ గ్రామం ఉత్పల్లి, బోధన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది.
కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజని తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 6నెలల జైలుశిక్ష, 100రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీనిజ కోహిర్కర్ శుక్రవారం తీర్పునిచ్చారు.

# నేడు అంతర్గాంలో శ్రీ నూకాంబిక జాతర

### తిరువీధి ఉత్సవం, అగ్నిగుండానికి ఏర్పాట్లు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో శ్రీనూకాంబిక(పోచమ్మ) జాతర శనివారం నిర్వహించనున్నారు. స్థానిక బర్మా, శ్రీలంక కాందిశీక కుటుంబాలు ఈ జాతరను గత ఆరున్నర దశాబ్దాలుగా ప్రతిఏటా ఘనంగా జరుపుకుంటున్నారు. గత తొమ్మిది రోజులుగా భక్తులు అమ్మవారి దీక్షను చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నూకాంబిక అమ్మవారి మంటపంలో పూజారులు కమ్మల ఫణీంధరశర్మ, నటరాజ్‌శర్మల ఆధ్వర్యంలో కుంకుమ, హోమాది పూజా కార్యక్రమాలు చేపట్టారు. అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు మాట్లాడుతూ ప్రతిఏటా ఉగాది అమావాస్య పర్వదినం రోజున నూకాంబిక జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో శూలాలు, ఘటాలు ధరించిన ఉపవాస దీక్షపరులు, భక్తులచే తిరువీధి ఉత్సవాన్ని డప్పుచప్పుళ్లతో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ అవరణలో అగ్నిగుండం ప్రవేశం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు దీక్షాపరులు, భక్తులు అగ్నిగుండంలో నడిచి తమ మొక్కులను చెల్లించుకోనున్నట్లు తెలిపారు. అంతర్గాం మండలంలోని ప్రజలతోపాటు దూర ప్రాంతాల నుంచి కూడ భక్తులు అధిక సంఖ్యలో ఈ జాతరకు తరలిరానున్నారు. శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకోనున్నారు. ఇందుకోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు తెలిపారు.

## సాగునీరు అందించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుది

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుదేనని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఎస్సారెస్పీ కాలువలో పారుతున్న సాగునీటిని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి మండలంలోని సర్వారం కాజిపల్లి 2టిఎ బిసి రిజర్వాయర్ ద్వారా మండలంలోని చివరి వరకు సాగునీరు అందించి రైతులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూశారని రైతుల పక్షాన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## అంతర్గాంలో చలివేంద్రాలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద, తహసీల్ కార్యాలయం అవరణలో స్థానిక అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అంతర్గాం తహసీల్దారు, ట్రస్టు గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులు, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దారు సతీష్‌రావు, గిరిదావర్లు శ్రీమన్, రమేష్, రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ పొనగంటి సత్యనారాయణ, ట్రస్టు చైర్మన్ అంగోతు రవినాయక్, ఉపాధ్యక్షులు గరిమెళ్ల సాయికిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోల ప్రణీత్‌గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## హిందీ రాజభాష కోసం ఎన్‌టిపిసి కృషి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి సంస్థ హిందీ రాజభాష కోసం విశేష కృషి చేస్తున్నదని ఇందు కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగులకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నదని ఎన్‌టిపిసి రామగుండంతెలంగాణ ప్రాజెక్టుల ఈడీ చందన్ కుమార్ సమంత తెలిపారు. శుక్రవారం ఎన్‌టిపిసి రామగుండంలో హిందీ రాజభాష వార్షిక పత్రిక 202425ను ఆవిష్కరించారు. ఈ పత్రికలో హిందీ భాష ప్రాముఖ్యత, రచనల గురించి వివరించారు. పత్రిక, రాజభాష ప్రాధాన్యత గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి ఉన్నతాధికారులు ఆర్.దాస్, కెసి.ఘోసి, అతర్‌సింహ గౌతమ్‌లు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేశం ఆదేశాల ప్రకారంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్‌ను నియమిస్తు రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ నియామక ఉత్తర్వులు అందజేశారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పోలోజు శ్రీనివాస్ వివిధ సామాజిక కార్యక్రమాలు భాగస్వాములైనందున బిసిలను చైతన్య పరుస్తూ వివిధ బిసి ఉద్యమాల్లో పాల్గొన్నందుగాను శ్రీనివాసును అధ్యక్షునిగా నియమించినట్లు లక్ష్మీ నారాయణ తెలిపారు. పోలోజు శ్రీనివాస్ తాన నియామకానికి సహకరించిన లక్ష్మీ నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## జైపూర్ ఎస్‌టిపిపి సమస్యలు పరిష్కారించాలి



**ప్రజాపక్షం/ జైపూర్ :** జైపూర్ ఎస్‌టిపిపిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, పవర్ ప్లాంట్ విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిఎంఎస్ నాయకులు కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో బొగ్గు పరిశ్రమల ఇంచార్జి, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యులు కొత్తకాపు లక్ష్మి రెడ్డి, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, పవర్ ప్లాంట్ విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు వెంటనే శాశ్వత ఉద్యోగాలు కల్పి ంచాలి అని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించిన కార్మికులకు పదోన్నతి కల్పించి, వారికోసం బస్సు సౌకర్యం అందించాలి అన్నారు. డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషన్ ఒప్పందం ప్రకారం క్యాంటీన్ ప్రారంభించి, కార్మికులకు నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. ఈఎస్ఐ హాస్పిటల్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు భీమా సౌకర్యం, ఉద్యోగ అవకాశం కల్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పులి రాజిరెడ్డి, మంద రమాకాంత్, ప్రధాన కార్యదర్శి దుశ భాస్కర్, బోడకుంట శ్రీధర్, పెద్దిరెడ్డి కిషన్ రెడ్డి, శివకృష్ణ, కె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు తీవ్ర అన్యాయం..కులగణన వెంటనే చేపట్టాలి



బిసి సంఘాల నాయకులు

**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్ :** దేశవ్యాప్తంగా కులగణన వెంటనే చేపట్టాలని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇది బిసిలపై వివక్షకు నిదర్శనమని బిసి సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని శ్రీహర్ష కళాశాల ఆవరణలో బిసి పోరా ట కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ 16న మంచిర్యాల ఐబి చౌరస్తా నుంచి హాజీపూర్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నామని, బిసి కుల సంఘాలు, బిసి వాదులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన 27 రాజ కీయ పార్టీలు కులగణనకు మద్దతుగా కేంద్రానికి లేఖలు పంపాయని, 10 రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపినా, ఇప్పటికీ కేంద్రం మొండి వైఖరి కొనసాగిస్తోంది అని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్‌ను కేంద్రం వెంటనే ఆమోదించి బిసి సమాజం ప్రజాస్వామ్యంలో బిజెపిని ప్రశ్నించేలా చేస్తుంది అని హెచ్చరించారు.బిసి సంఘాల జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, నాయకులు డాక్టర్ చుంచు రాజకిరణ్, కర్రె లచ్చన్న, శాఖపురి భీంసేన్, గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, బండోజు రాజమౌళి, అంకం సతీష్, చంద్రగిరి చంద్రమౌళి, షేక్ సల్మాన్, బండ సతీష్, సురేందర్ చారి, ఆరెందుల రాజేశం పాల్గొన్నారు.

## యాదవుల అస్తిత్వాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి





**ప్రజాపక్షం/నస్పూర్ :** మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖ్యలు యాదవుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, అవి తక్షణమే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ యాదవ ఒగ్గు పూజార్ల సంక్షేమ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవులు అనాదిగా ఒగ్గు వృత్తితో కొనసాగుతూ మల్లన్న దేవునికి ఒగ్గు పూజారులుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొమరవెల్లి మల్లన్న దేవాలయంతో సహా శ్రీశైలం, వేలాల, గొల్లగట్టు జాతరలలో యాదవులే ప్రధానంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అలాంటి యాదవులపై అవాస్తవ వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. మంత్రి తాను చేసిన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజనవేన శ్యామకుమార్ యాదవ్, చిట్ట వన వెంకటేష్, అల్లంల వెంకటేష్, సరొద్దర్శి అంగ మల్లయ్య, అల్లంల మల్లేష్, చింతల రాయమల్లు, కసాడి మొండన్న, నగేష్, తిరుపతి, లింగన్న, నాగరాజు, రఘు, హరీష్, భానేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** తెలంగాణ మైనార్టీకి చెందిన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి వ్యాపారాలను ప్రారంభించడంలో సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం పథకం ప్రారంభించిందని తెలిపారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, రేషన్ కార్డు వివరాలు దరఖాస్తు ఫారంలో ఇవ్వబడతాయని, రేషన్ కార్డు అందుబాటులో లేని సందర్భంలో మాత్రమే అభ్యర్థి మీ సేవ ద్వారా జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు 2155 ఏళ్ళు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు 21 60 ఏళ్ళు వయస్సు కలిగి ఉండాలని తెలిపారు.

ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 5వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో https://tgobm msnew.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గత 5 సంవత్సరాలుగా మైనార్టీ కార్పొరేషన్, ప్రభుత్వం నుండి రాయితీని పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు.

## అక్రమంగా పశువుల తరలింపు...ముగ్గురిపై కేసు



**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** పశువుల అక్రమ రవాణా నేరం అని, పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెంచికలపేట్ ఎస్ఐ కొమురయ్య తెలిపారు. శుక్రవారం పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామం నుంచి హస్నాబాద్ ఎద్దుల అంగడికి ఐదు ఎద్దులు, రెండు దున్నపోతులను తరలిస్తుండగా ఎలకపల్లి పెట్రోల్ బంక్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు దాడి నిర్వహించి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వాహనంలో కరీంనగర్‌కు చెందిన జాఫర్, మహ్మద్ రఫీ, బెజ్జూర్ మండలం కుకుడ గ్రామానికి చెందిన శ్రీశైలం ఉన్నట్లు గుర్తించామని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు.

## జాతీయ విపత్తు నిర్వహణపై అవగాహన



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జాతీయ విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అధికంగా అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, విపత్తులను ఎలా ఎదుర్కోవాలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచిం చారు. అగ్నిప్రమాదాలు, ఇతర విపత్తుల వల్ల జరిగే ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించుకునే మార్గాలను వివరించారు. తదనంతరం అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించగా, విద్యార్థులు విపత్తుల సమయంలో ఎలా స్పందించాలి, తమను తాము, ఇతరులను ఎలా రక్షిం చుకోవాలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దామక కమలాకర్, అగ్నిమాపక సిబ్బంది శివకుమార్, ఉదయ్ కిరణ్, ప్రశాంత్, శ్రీనివాస్, రమేష్, ఉపాధ్యాయులు గోవర్ధన చారి, రాజన్న, బుచ్చిలింగయ్య, ప్రకాష్ బానావత్, జ్యోతిశీల మణెమ్మ, నరహరి శర్మ, శ్రీనివాస్, రజితారాణి, కాంతయ్య, అజీమ్, సుస్మిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని జామా మస్జిద్ ఇమామ్ మౌలానా అయజ్ అహ్మద్ అష్రఫీ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జామా మస్జిద్‌లో వాక్ చట్ట సవరణ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్లింలు చేతికి బ్లాక్ బ్యాండ్ ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ బిల్లు పార్లమెంట్ లో తీసుకువచ్చిందన్నారు. వక్ఫ్ బోర్డు నిర్ణయం అంతిమంగా ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిర్ణయించాలని చెప్పడం ప్రభుత్వం జోక్యం చేసుకోవడమే అవుతుందన్నారు. ఇది వక్ఫ్ ఆస్తులను అపహరించే కుట్రలో భాగమేనని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెహమాన్, షబ్బీర్, ఎండి అహ్మద్,తాజ్, షాకీర్, సయ్యద్ రహమన్,ఎండిఆర్షద్, ఖలీల్, నాయిమ్‌ఖాన్, అబ్బు, సాలం అఖీల్ పాల్గొన్నారు.

## మెకానికల్ ఛార్జ్ హ్యాండ్ ఫలితాల జాప్యంలో ఆంతర్యం ఏమిటి..?



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి యాజమాన్యం వెల్డర్ ఫలితాలను విడుదల చేసినప్పటికీ, మెకానికల్ ఛార్జ్ హ్యాండ్ ఫలితాలను ఇంకా ప్రక టించకపోవడంపై ఏఐటియుసి శ్రీరాం పూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న ఇంటర్నల్ అభ్యర్థుల కోసం మెకా నికల్ ఛార్జ్ హ్యాండ్, వెల్డర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించారని, కానీ వెల్డర్ ఫలితాలను మాత్రమే విడుదల చేయ డం, మెకానికల్ ఛార్జ్ హ్యాండ్ ఫలితాలను చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. పరీక్షలు పూర్త య్యి ఆరు రోజులు గడుస్తున్నా ఫలితాలు వెల్లడించకపోవడం శ్రామిక వర్గాల్లో అసహనం రేపుతోందని, యాజ మాన్యం తక్షణమే ఫలితాలను ప్రకటించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జాతీయ వృషు పోటీల్లో బెల్లంపల్లి క్రీడాకారులకు రజత పతకాలు




**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్‌లో ఈ నెల 24 నుంచి 28 వరకు జరిగిన 8వ ఫెడరే షన్ వృషు పోటీల్లో బెల్లంపల్లి క్రీడాకారులు ప్రతిభ చూపి రెండు రజత పతకాలు సాధించారు. గడిపెల్లి ప్రవళిక, దాసరి సంహితలు రజత పతకాలు గెలుచుకున్నట్లు వృషు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వృషు అసోసియేషన్ అధ్యక్షుడు వేముల సతీష్ మాట్లాడుతూ బెల్లంపల్లి క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభను నిరూపించుకోవడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి, దేశానికి కీర్తి తేవాలి అని ఆకాంక్షించారు. విజేతలను అసోసియేషన్ కార్యదర్శి ఆవుల రాజనర్సు, మాస్టర్ మల్లేపల్లి జితేందర్, క్రీడా ప్రేరకులు, ఇతర సభ్యులు అభినందించారు.

## గుడుంబా అమ్ముతూ పట్టుబడ్డ వ్యక్తి బైండ్ ఓవర్



**ప్రజాపక్షం/మందమర్రి :** గుడుంబా విక్రయిస్తుండగా పట్టుబడ్డ వ్యక్తిని తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారం మేర కు మందమర్రి పట్టణంలోని దొర్ల బంగ్లా ఏరియాకు చెందిన మానుపాటి సంపత్ అనే వ్యక్తి గుడుంబా విక్ర యిస్తున్నట్లు తెలుసుకున్నారు. దీంతో ఎఎస్ఐ మాజీద్ నేతృ త్వంలో పోలీసులు గురువారం దాడి చేసి, అతని వద్ద నుంచి 2 లీట ర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి భవిష్యత్తులో మళ్లీ గుడుంబా వ్యాపారంలో లేదా నేర కార్యకలాపాల్లో పాల్గొనకుండా ఉండేందుకు మందమర్రి తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని అదనపు ఎస్ఐ వివరించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/ తాండూర్ :** తాండూర్ మండలంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో2014–15 సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించినపూర్వ విద్యార్థులు శుక్రవారం సురభి మినీ ఫంక్షన్ హాల్‌లో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాభారతి పాఠశాల కరస్పాండెంట్ సురభి ఆగమ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పదేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇలా ఒక్క చోట కలుసుకోవడం ఆనందదాయకమని అన్నారు. సమ్మేళనంలో స్నేహితులంతా ఒక్కచోట చేరి, చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సంతోషంగా గడిపారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను స్మరించుకుంటూ, హాజరైన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు

ఎస్సై అశోక్



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్సై అశోక్ కుమార్ మన్మథ్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనదారులకు సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేయరాదని సరైన ధ్రువపత్రాలు వెంబట ఉంచకోవాలని మైనర్లకు వాహనాలు ఇవ్వ కూడదని నియమాలు పాటించాలని పాటించనిచో ఫైన్ తప్పని తెలియజేస్తూ మరిన్ని సూచనలు తెలియజేశారు.

## బై బాపు-జై భీమ్-జై సంవిధాన్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ముధోల్ :** మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మహనీయులు భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన బాపూజీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అస్తిత్వాన్ని వారి కృషిని గుర్తుచేశారు. ప్రతి కార్యకర్త సైన్యంలా పని చేయాలని,సమాజంలో సమానత్వము ,పౌరహక్కుల పరిరక్షణ కోసం బాపూజీ, డా.అంబేద్కర్ చేసిన పథాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి,మండల ఇంచార్జ్ రావుల గంగా రెడ్డి,నాయకులు శంకర్ చంద్రే,ప్రేమ్ నాథ్ రెడ్డి,ముత్యం రెడ్డి ,కిషన్ పటేల్ ,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## ముందస్తు ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం సాయంత్రం అధికారులు ముందస్తు ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలు,అధికారులకు ముందస్తు విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ అధికారులంతా జిల్లాను అన్ని రంగాలలో ముందు నిలిపేలా కృషి చేయాలన్నా రు.అధికారులు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కలెక్టర్ అకాంక్షించారు. మెప్మాఆధ్వర్యంలో ముగ్గులను పరిశీలించారు.

# లోడుపల్లి అటవీలో నీల్గాయి వేట

ఉపాధ్యాయుడు సహా ఇద్దరు అరెస్ట్, నలుగురు పరార్



**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండలంలోని లోడుపల్లి అటవీ ప్రాంతంలో నిషేధిత నీల్గాయి వేట కలకలం రేపింది. విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు శుక్రవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించి నీల్గాయిని వేటాడిన నిందితులను పట్టుకున్నారు. అటవీ అధికారులు నిందితుల వివరాలు మీడియాకు వెల్లడించారు. నీల్గాయిని వేటాడిన వారిలో చాపిడే వెంకటేష్, ఆత్రంరవి, గొర్లపల్లి మొండి, మన్నేపల్లి శ్రీహరి, ఆత్రం భీమయ్య, దుర్గం రవీందర్ అనే ఆరుగురు వేటగాళ్ల ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. నింధితుల్లో దుర్గం రవీందర్, చాపిడే వెంకటేష్ ను అదుపులోకి తీసుకోగా, మిగతా నలుగురు తప్పించుకుని పరారయ్యారన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం అటవీశాఖ ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిందని, అటవీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో వేట గుట్టురట్టైందని తెలిపారు. పరారైన నిందితులను త్వరలో పట్టుకుంటామని అన్నారు. పట్టుబడిన నింధితుల్లో దుర్గం రవీందర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మేరగూడలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండటం గమనార్హం. ఈ దాడిలో ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్, ఎఫ్‌బిఒ సంగదీప్, సతీష్, లచ్చన్న, మనోహర్, ఎఫ్ఎస్ఒ శంకర్, అనిమల్ ట్రాకర్లు శ్రీకాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.


## పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/తానూర్ :** పోస్టల్ బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పోస్టల్ జిల్లా మేనేజర్ సిరిసిల్ల కళ్యాణ్ అన్నారు.ఇటీవలే చిన్న ప్రమాదానికి గురైన కోలూర్ తండా గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తికి ఇన్సూరెన్స్ కలిగి ఉండడం ద్వారా ఆయనకు కోలూర్ గ్రామపంచాయతీలో రూ.65000 చెక్కులను శుక్రవారం మేనేజర్ కళ్యాణ్,రేషన్ డీలర్ శంకర్రావు,గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల రైతులు పోస్టల్ బ్యాంకింగ్ అకౌంటులను తీయం చుకున్నారు. మేనేజర్ మాట్లాడుతూ..ఇన్సూరెన్స్ కలిగి ఉండడం ద్వారా అన్ని ప్రభుత్వ సబ్సి డీలకు, ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలకు పోస్టల్ బ్యాంకింగ్ ఖాతా ఉపయోగపడుతుందని, పోస్టల్ బ్యాంకింగ్ లో బీమా సౌకర్యం కూడా ఉంటుందని,బీమ ప్రీమియం 520 రూపాయల నుండి 750 రూపాయల వరకు చేసుకోవచ్చని అన్నారు.ఈ పోస్టల్ బ్యాంకు లో బీమా చేసుకున్న వ్యక్తి,ప్రమాదవశాత్తు మరణిస్తే, అంగ వైకల్యం ఏర్పడితే 10 లక్షలు,15 లక్షలు వరకు భీమ పొందవచ్చని,మెడికల్ ఖర్చుల కొరకు కూడా ఈ సంస్థ ఉపయోగకరంగా ఉంటుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు మహేష్,మాజీ ఎంపీటీసీ సురేష్ పటేల్,శ్రీనివాస్ రెడ్డి,ఐబిసి దశరథ్,పవన్,గ్రామపంచాయతీ కార్యదర్శి తిరు పతిరెడ్డి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని వీర్ పథకంలో మెరిసిన కుసుమాలు..





**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాలలోని ఐదుగురు అగ్నివీర్ జాబ్‌కు ఎంపికయ్యారు.రాజుర గ్రామంలోని తల్లిదండ్రుల కల నెరవేర్చిన రాకేష్ జెడ్ల తల్లిదండ్రులు భూమేష్ లక్ష్మి అగ్ని వీర్ పథకానికి గురువారం వచ్చిన ఫలితాల్లో ఎంపిక కావడం జరిగింది.అలాగే ఇదే రాజుర గ్రామా నికి చెందిన ముసిరే సాయన్న లక్ష్మి దంపతుల కొడుకు సయేందర్ ఎంపిక కావడం జరిగింది.రాకేష్ జెడ్ల యువతరంగ్ డిఫెన్స్ అకాడమీ హైదరాబాద్ గత రెండు మూడు సంవత్సరాలుగా శిక్షణ పొంది గత సంవత్సరం పరీక్ష రాయగా అగ్ని వీర్ ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు.అలాగే మండలంలోని నగర్ తాండ రూప్ సింగ్ ఎంపిక కావడం జరిగింది.అలాగే అబ్దుల్లాపూర్ నుండి వంశీ మన్మథ్ నుండి కొత్తూరు సందీప్ ఎంపిక కావడం జరిగిందని తల్లిదండ్రుల చేసిన మేలు గురువులు చేసిన కృషికి నిదర్శనం అగ్ని వీర్ జాబులు అని గురువులు చేసిన మేలుకు కృషికి అభినందనలు తెలియజేశారు.సయేందర్ ఇందూర్ అకాడమీ నిజామాబాద్‌లో శిక్షణ పొంది.గత సంవత్సరం పరీక్ష రాయగా అగ్ని వీర్ కు ఎంపికయ్యారని తెలియజేశారు.రాకేష్ జడ్ల యువతరంగ్ అకాడమీ శిక్షణ ఇచ్చిన గురువులకు సాగర్ గౌడ్ నవీన్ ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులపై పంజాబ్ ఆప్ ప్రభుత్వం,పోలీసుల దాడులపైనిరసన



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పంజాబ్‌లో రైతుల నిరసనపై పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్.కే.ఎమ్) ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రం ఆర్‌డిఓ కార్యాలయం ముందు నిరసన చేశారు.ఈ సందర్భంగా ఎఐఎడబ్ల్యూఎ జిల్లా ప్రధనకార్యదర్శి నూతన్ కుమార్,ఎఐకెఎమ్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజు మాట్లాడుతూ..భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు,పంజాబ్ పోలీసులు జగ్జీత్ సింగ్ దల్లెవాల్,శ్రవాణ్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతునాయకులు,కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారని అన్నారు.ఖనౌరి,శంభు సరిహదులలో ఆందోళన చేస్తున్న రైతుల టెంట్లు,వేదికలను పోలీసులు బుల్డోజర్లతో కూల్చివేసి,ట్రాక్టర్ ట్రైలర్లు,ట్రాలీలు,ఇతర ఉపకరణాలను ఎట్టుకెళ్ళారన్నారు.ఖనౌరి,శంభు పంజాబ్ సరిహద్దులను ఆందోళన చేస్తున్న రైతులు,కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు హర్యానా పోలీసులు మూసివేశారని,రైతు సంఘాలు () రుణమాఫీ వంటి నిజమైన దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న డిమాండ్ల కోసం పోరాడుతున్నాయని,నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ప్రతిరోజు 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నందున వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా, వారిని అప్పుల నుండి విముక్తి చేయడం ద్వారా రైతుల పోరాటాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం రూ.16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసిందని,కానీ ఒక్క రూపాయి కూడా రైతు రుణాన్ని మాఫీ చేయలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎఐఎడబ్ల్యూఎ జిల్లా అధ్యక్షులు డకూరు తిరుపతి ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య,గిరిజన సంఘ అధ్యక్షులు శంభు, ఏ.ఐ.కె.ఎమ్,ఎస్. జిల్లా నాయకులు గోనె స్వామి, గుట్ల ప్రసాద్,మంక శ్రీనివాస్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండాలి..

మస్కాపూర్ ప్రధానోపాధ్యాయులు బి.నరేందర్ రావు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** పిల్లలు తల్లిదండ్రులు,పెద్దల పట్ల అంకిత భావం కలిగి ఉండాలని మస్కాపూర్ ఉ న్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్‌రావు అన్నారు. శుక్రవారం. పాఠశాలలో ఏర్పా టు చేసిన మాతృ పితృ వందనం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడతుఊ ప్రస్తుత సమాజంలో అనేక అవలక్షణాలు కొనసాగుతున్నాయని వీటిని రూపుమాపుటకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలన్నారు.రోజు చాలా చోట్ల హింస, దోపిడిలు ఎదెచ్చగ కొనసాగుతున్నాయని అన్నారు.పిల్లల్లో మంచి అలవాట్లు పెంపోందించాలనే ఉద్దేశముతో కార్యక్రమం కొనసాగిస్తున్నామని అన్నారు.అనంతరం పిల్లలు వారి తల్లిదండ్రుల పాదాలను కడిగి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ అనుభవాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,గ్రామా భివృద్ధి నాయకులు ఎర్రన్న,లక్ష్మ ణ్, ఉపేందర్, వెంకటేష్, టీచర్లు కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, తొంటి శంకర్, శోభారాణి, ఇమ్రాన్ ఫరాజ్,కిషన్ ప్రసాద్,విజయ్ కుమార్, షఫీ, రవి, చందన, లక్ష్మ ణ్‌రావు, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు**

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** పెంబి మండలంలోని జెడ్‌పిహెచ్ఎస్ పెంబి ఉన్నత పాఠశాల లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్నీ జిల్లా విద్యాధికారి రామారావు సందర్శించారు.ఈ సందర్భంగా భౌతిక రసాయన విషయ పరీక్ష నిర్వహించడం జరిగిందని,గదులన్నీ తిరిగి అక్కడి సిఎస్,డిఓ లకు పలు సూచనలు చేశారు.శుక్రవారం రోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర విషయ పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులు 9129 గాను 9119 మంది హాజరయ్యారని,10 మంది గైర్హాజరు అయ్యా రని ఆయన తెలిపారు.కాపీయింగ్ జరుగకుండా అందరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ నుండి సరియైన సెట్ ప్రశ్నా పత్రాలను తీసుకోవాలని,అదేవిధంగా జాగ్రత్తగా జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీష్ లో సరియైన విధంగా పోస్ట్ చేయాలని సూచించారు.ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు.ఇందులో విద్యాశాఖ సమన్వయ కర్త లింబాద్రి, ముఖ్య పర్యవేక్ష కులు,శాఖాధికారి పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ నియమాలను పాటించని పలు రైస్ మిల్లుల యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వానికి సమయానికి ధాన్యం అందివ్వని రైస్ మిల్లర్లు,అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలో తేడాలు ఉన్న 9రైస్ మిల్లులను జప్తు చేసి,చట్ట ప్రకారం కేసులను నమోదు చేసినట్లు తెలిపారు.ధాన్యానికి సంబంధించి 38 కోట్ల రూపాయల విలువైన సిఎంఆర్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని,20 ఎకరాల రైస్ మిల్లర్ల యజమానుల భూములను బ్లాక్ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వానికి ధాన్యం బకాయి పడ్డ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

## కన్నుల పండగగా అంజన్నస్వామి పడిపూజ



ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ధర్పల్లి మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శ్రీ అంజన్నస్వామి పడిపూజ కార్యక్రమం పురోహితులు, గురు స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అంజన్న స్వాములు మాట్లాడుతూ అంజన్న స్వామి వారికి పంచా మృతాలతో అబిషేకాలు చేసి భజన పాటలు పాడుతూ స్వామి నామస్మరణతో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించామని తెలిపారు. అంజన్న స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం వచ్చిన స్వాములకు ఇతర భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంజన్న స్వాములు, ప్రజలు పాల్గొన్నారు.

## బిసిటియు డైరీని ఆవిష్కరించిన సిపి



ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని పోలీసు కమీషనరేట్‌లో పోలీసు కమీషనర్ సాయిచైతన్య బీసీ ఉపాధ్యాయ సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఉపాధ్యాయ సంఘం చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. బీసీ ఉపాధ్యాయ సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవపురం గోపాలకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షులు ఎ.మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, బీసీటీయు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మీ, మాక్లూర్ మండల బీసీటీయు అధ్యక్షులు గంగోనె సంజీవ్, సలహాదారులురమణస్వామి, పాల్గొన్నారు.

## హోరా హోరీగా సాగిన తైబజార్ వేలం పాట



ప్రజాపక్షం/ఆర్మూర్ : మునిసిపల్ కార్యాలయంలోని కమిషన్ ఏ రాజు ఆద్వర్యంలో శుక్రవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో షఫీ, తలారి చదు, మోయినుద్దీన్‌లు పాల్గొన్నారు. తైబజార వేలం పాట 30 లక్షలకు షఫీ దక్కించుకున్నారు. పోయిన సంవత్సరంలో 9 నెలల కాలంలో 22లక్షల 80 వేల పోగా ఈ సంవత్సరం 30లక్షలకు షఫీ దక్కించుకున్నందుకు మునిసిపల్ కమిషనర్ ఆర్మూర్ పట్టణ ప్రజల తరఫున మునిసిపల్ సిబ్బంది తరఫున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఓ, దిలీప్, సాయన్న పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సలహాలు,సూచనలు అందించాలి




ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్: ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమీక్షలో భాగంగా గత పలు ఎన్నికల్లో పోలీసు శాఖ వారి సహకారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రత్యేక ఏర్పాట్లు ఎన్నికల నిర్వహణ తీరుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. మరింత మెరుగ్గా రాబోవు ఎన్నికలను నిర్వహించాలన్నారు.అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు,పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవస రమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గద ర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల,విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టామని,రానున్న రోజులలో ఎన్నికలను ఇది స్ఫూర్తితో మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని, ఓటింగ్ శాతాన్ని మరింత పెంచు తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్డిఓ రత్నకల్యాణి,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అష్టముఖి కొనేరులో పుణ్య స్నానాలు



ప్రజాపక్షం/ఎడపల్లి: నరసింహ స్వామి ఆలయంలో అమావాస్య శనివారం సందర్భంగా ఏర్పాట్లు పూర్తి శనివారం అమావాస్య పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి విచ్చేయచున్న భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు ఆలయ ఇన్‌ఛార్జి కార్య నిర్వహ ణాధికారి నాయకం రాములు తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారు లో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నేడు శనివారం అమావాస్య పురస్కరించుకొని అష్ట ముఖీ కొనేరులో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిస్వామి వారిని దర్శించుకుంటారు. దక్షణ భారత దేశంలోనే ప్రసిద్ధి గాంచిన అష్ట ముఖి కొనేరులో భక్తులు తరలివవచ్చి పుణ్య స్నానాలు ఆచరించి నరసింహ స్వామిని దర్శించుకుంటే భక్తుల సకల పాపాలు హరించబడతాయని ఆలయ ఈఓ సూచిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నీ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు దర్శనానికి విచ్చేసే భక్తులు అష్టముఖీ కొనేరులో స్నానాలు ఆచరించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని, దర్శనానికి క్యూలైన్లను పాటించాలన్నారు. గుట్టపైన ప్లాస్టిక్ కవర్లను వాడ వద్దని భక్తులకు సూచించారు. భక్తులు ఆలయ సిబ్బం దికి, పోలీసులకు సహకరించాలని కోరారు. ఎడపల్ల ఇఎస్సైవం శీకృష్ణరెడ్డిగట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## 'రాజీవ్ యువ వికాసం' దరఖాస్తులు




ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రాజీవ్ యువ వికాసం' స్వయం ఉపాధి పథకాలకు జిల్లాలోని వెనుకబడిన వర్గాల బీసీ, ఈబీసీ ఫెడరేషన్‌లకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ పథకం ద్వారా గరిష్టంగా రూ. 4 లక్షల వరకు రునం పొందవచ్చన్నారు. 50 వేల లోపు విలువ చేసే యూనిట్‌కు 100 శాతం సబ్సిడీ వర్తిస్తుందని, లక్ష రూపాయలలోపు యూనిట్‌కు 90 శాతం సబ్సిడీ 2 లక్షలనయూనిట్‌కు 80 శాతం సబ్సిడీ 4 లక్షల వరకు విలువ చేసే యూనిట్‌కు 70 శాతం సబ్సిడీ వర్తిస్తుందని వివరించారు. అభ్యర్థులు వ్యవసాయేతర పథకాలకు సంబంధించిన యూనిట్ల స్థాపనకై 2155 ఏళ్ల వయస్సు వ్యవసాయ ఆధారిత పథకాలకు 2160 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల లోపు ఉన్న వారు అర్హులని బ్యాంకు సమ్మతి తప్పనిసరిగా ఉండాలన్నారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్‌కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు బ్యాంకు ఖాతా ప్రతులను తప్పనిసరిగా జత చేయాలన్నారు. ఏప్రిల్ 5లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన దరఖాస్తులను అర్జీదారు డౌన్‌లోడ్ చేసుకుని దరఖాస్తుకు ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంకు ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపీడీఓలకు మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల శ్రద్ధ వహించాలి



ప్రజాప్రక్షం/ధర్పల్లి : తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలవికాస్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ మంజుల పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ధర్పల్లి మండల కేంద్రంలో మహిళా విభాగం వారి పాత్ర అంశంపై బాలవికాస్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలవికాస్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ మంజుల, సేవాదళ్ ఇన్‌చార్జి పుష్పలత, బాలవికాస్ జిల్లా జాయింట్ కోఆర్డినేటర్ శోభ విచ్చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు చేస్తున్న పనులపై దృష్టి పెట్టాలన్నారు. చిన్నతనంలో ఎలాగా వారిని మలిస్తే అలాగే తయారవుతారని దైవభక్తిదేశభక్తి పెద్దలను గౌరవించటం సమాజంలో ఎలా మెదలాలో అర్థమయ్యేలా బోధించినప్పుడు మంచి పౌరులుగా తయారవుతారన్నారు. ఏ విత్తనం వేస్తే అదే ఫలాలు వచ్చినట్లు మంచి నేర్పితే మంచి ఫలితాలు చెడు నేర్చుకుంటే చెడు ఫలితాలు వస్తాయన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకునేలా చూడాలన్నారు. వారికి నచ్చిన రంగం వైపు శిక్షణనందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో యూత్ కోఆర్డినేటర్ వినిత, జాయింట్ కోఆర్డినేటర్ జ్యోతి, సమితి మహిళ కన్వీనర్ కృష్ణవేణి, మంథెన లక్ష్మీ, పిండి మమత, సత్యసాయి ప్రతినిధులు చిలుక శంకర్, మచ్చ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో 40డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రతలు



ప్రజాపక్షం/ఎడపల్లి : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు జనాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. వరుసగా మరో మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆందోళన మరింత తీవ్రం అవుతుంది. శుక్రవారం ఎడపల్లి మండలంలో ఉదయం 11గంటల నుంచే ఎండలు తారెత్తించాయి. మధ్యాహ్నం 12:30గంటలకు 38డిగ్రీల దాకా నమోదు కావడం జనాల్లో ఆందోళన కల్గిస్తుంది. అంతేగాకుండా మధ్యాహ్నం రెండు గంటల తరువాత ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకు చేరుకోవడంతో జనాలు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. ఎండలు దంచి కొట్టడంతో మధ్యాహ్నం సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

## చెరువు కట్ట రోడ్డును కమ్మేస్తున్న కంప చెట్లు




ప్రజాపక్షం/ఎడపల్లి : నిజామాబాద్ జిల్లా ఎడపల్లి పెద్ద చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు ప్రమా దకరంగా మారాయి. చెరువు కట్టపై నుంచి రైతులు బైక్‌లపై, ట్రాక్టర్లపై వెళ్తుంటారు. ఈ క్రమంలో చెరువు కట్టపై ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. ఈ దారిగుండా పోయే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో పాటు ముళ్లుగుచ్చుకొని ప్రమాదాలు చోటు చేసుకుం టాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

## ఎడపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్




ప్రజాపక్షం/ఎడపల్లి : నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని వీఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో కుల, మత బేదం లేకుండా ఎలాంటి వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించాలని ప్రతిజ్ఞ చేశారు. ఇన్‌ఛార్జి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం యాదగిరి, తాహెర్ బిన్ హం దాన్ ను, అంతిరెడ్డి రాజారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకా డమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ ఛైర్మన్ అంతిరెడ్డి, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు ఈరంటి లింగం, ఎల్లయ్య యాదవ్, నీరడి రవి కుమార్, సరిదాస్, నాయుడి శంకర్, కామప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో కొనసాగుతున్న ఏర్పాట్లు



ప్రజాపక్షం/ఎడపల్లి : సారంగపూర్ గ్రామ శివారులోని ఎన్సీఎస్సెప్ షుగర్ ష్యాక్టరీ వద్ద గల శ్రీ కోదండ రామాలయంలో ఉగాధి, శ్రీ రామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించుటకు శ్రీ సీతా రామ ఆలయ కమిటీ ఏర్పాట్లను చేశారు. ఆలయాన్ని ఎల్‌ఈడీ లైట్లతో సుందరంగా తీర్చిదిద్దారు. ఉగాది నుంచి శ్రీ రామ నవమి మరుసటి రోజు వరకు శ్రీ సీతారామ కల్యాణం, పట్టాభిషేకం, యజ్ఞ హోమాలతో ఘనంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి ప్రజలు తమవంతు సహాయ సహకారాలు అందచేయాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

# పరిశ్రమను తెరిపించాలి.. లేదా రాజీనామా చేయాలి

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ ప్రతినిధి:** బిజెపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం సమీపంలో మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ)ను తెరిపించాలని లేదంటే ఎంపి, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక మూతపడిన సిమెంట్ పరిశ్రమను సందర్శించారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వస్తే సిసిఐను తెరిపిస్తామని హామీనిచ్చారని ఎన్నికల అనంతరం ఈ అంశాన్ని విస్మరించారని విమర్శించారు. స్థానిక సిసిఐ భూములను రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మార్చే కుట్ర జరుగుతుందని అన్నారు. సిసిఐకి చెందిన సంపదను అదానికి కట్టబెట్టడంతో పాటు 700 ఎకరాల భూములను అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు.




సిసిఐని తెరిపించేందుకు స్థానిక బిజెపి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని లేదంటే పదవులకు రాజీనామా చేసి ఉద్యమంలో కలిసి రావాలని హితవు పలికారు. అంతకు ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం సిసిఐ ప్రారంభమైందని సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభ దశలోనే 100 సంవత్సరాలకు సరి పడా ముడి సరుకు ఉందని అనాడే నిపుణులు చెప్పారని అన్నారు. కానీ పది సంవత్సరాలు నడవకముందే సిమెంట్ ఫ్యాక్టరీను మూసి కార్మికులకు తొలగించడం, కొందరిని బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సిసిఐను పునప్రారంభిస్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం సిసిఐను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవికుమార్, మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సిసిఐ సాధన కమిటి కోకన్వీనర్ విజ్జగిరి నారాయణ, సభ్యులు నంది రామయ్య, అలాల అజయ్, గుడిపెల్లి నగేష్, సాజిద్‌ఖాన్, బండి దత్తాత్రి, బొల్లు ఈశ్వర్‌దాస్, వెంకట్ నారాయణ, దాసరి రమేష్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కుంటా రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ అరుణ్‌కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ల చోరీ..

## నిందితుడి అరెస్ట్

**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్‌లో జల్సాలకు అలవాటు పడి బైకులను దొంగిలిస్తున్న కసాబ్‌గల్లికి చెందిన షేక్ అహ్మద్ మేస్త్రీని శుక్రవారం అరెస్టు చేసినట్టు నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. నిందితుడు కుటుంబ అవసరాలకు జల్సాల కోసం బైకులను చోరీచేసి మహారాష్ట్రలో అమ్మేవాడని ఆయన తెలిపారు. తనిఖీ చేస్తుండగా నిందితున్ని అరెస్టు చేసి మూడు బైకులను స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయం తనిఖీ



**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం నందిపేట్ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, మండల విద్యాధికారి అవదూత గంగాధర్‌లు కలిసి కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని తనికీ చేశారు. విద్యాలయం గదులను, పరిసరా లను తనిఖీ చేశారు. అప్పుడే విద్యార్థులు భోజనాలకు రావడంతో వంటలను పరిశీలించారు. వారిముందే భోజనాలు ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకునానరు. బాగా ఉన్నాయని చెప్పడంతో అధికారులు సంతోషించారు. నాణ్యమైన సరుకులు తేవాలని, మెను ప్రకారం భోజనాలు వండాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు ప్రిన్సిపాల్‌కు చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యేని అరెస్ట్ చేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు



**ప్రజాపక్షం/ఆర్మూర్:** మోకీల పిఏసిలో ముగిసిన జీవన్‌రెడ్డి విచారణ, మోకిలా పిఎస్‌లో 114 ఎకరాల భూమి కబ్జా చేశాడని కేసు నమోదైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టులో జీవన్ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాదులు ముఖుల్ రోహిత్గి నిరంజన్ రెడ్డిలు వాదించారు. సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ పొందిన జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డిని అరెస్టు చేయవద్దని మోకిలా పోలీసులు ఎప్పుడు విచారణకు పిలిచినా వెళ్లాలని జీవన్ రెడ్డికి సూచించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

**ప్రజాపక్షం/బాన్సువాడ :** నసురుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందడంతో శుక్రవారం మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ జుబేర్ స్తానిక నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో మండల నాయకులు నర్సింలు గౌడ్, అప్రోజ్, శంకర్, సాయిలు, గంగారాం, బాలయ్య, అంజయ్య, రాములు పాల్గొన్నారు.

# 9న ఐఆర్‌సిటిసి సప్త, జ్యోతిర్లింగ దర్శనయాత్ర ప్రారంభం

**ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఏళ్లు జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్ ఐఆర్‌సీటీసీ ప్రత్యేక టూరిస్ట్ ప్యాకేజీతో భారత గౌరవ్ ప్రత్యేక టూరిస్ట్ రైలు ప్రారంభించామని ఐఆర్‌సిటిసి సికింద్రాబాద్ టూరిజం జనరల్ మేనేజర్ డీఎస్‌జీపీ కిషోర్ తెలిపారు. ఏప్రిల్ 9న ఐఆర్‌సీటీసీ సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్ నిజామాబాద్ మీదుగా ఉజ్జయినికి వెళుతుందని తెలిపారు. ఏడు జ్యోతిర్లింగాల దర్శనాలు ఉజ్జయిని మహాకాళేశ్వర్, ద్వారకానాగేశ్వర్, సోమనాథ భీమాశంకర్, త్రయంబకేశ్వర్, గృశ్వే శ్వర్, జ్యోతిర్లింగాలను సందర్శన ఉంటుందని ఈ యాత్రలో అల్పహారం, మధ్యాహ్నం రాత్రి భోజనం రవాణా హోటల్ గదులతో కలిపి ట్రావెల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రతి కోచ్‌లో సెక్యూరిటీ గార్డ్, టూర్ గైడ్ అందుబాటులో ఉంటారని (కన్ఫామ్ బెర్తులతో) టికెట్ ప్రారంభ ధర




రూ.20980 ఉంటుందని ఈ సదా వకాశాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఏప్రిల్ 9న ఉదయం 7 గంట లకు రైల్వేస్టేషన్‌లో ఈ రైలు ఆగుతుందని తెలిపారు.వివరాలకు మార్కెటింగ్ ఇన్‌చార్జి నరేష్ బాబుఓర్పును సంప్రదించాలని 9701360701, 9281030711, 9281030713 లను సంప్రదించాలని కోరారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన గూల బాల కిష్టయ్య (30) అనే వ్యక్తి గ్రామ శివారులో శుక్రవారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై దానికి తోడు ఆరోగ్యం బాగా లేకపోవడంతో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నా రు. మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

## రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

గోర్‌బోలి భాషపై అసెంబ్లీలో తీర్మానించటం సంతోషకరం

**ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** గోర్‌బోలి భాషపై అసెంబ్లీలో తీర్మానించటం సంతోషకరమని సిఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకు బంజారాల పక్షాన రుణపడి ఉంటామని ఐడీసీయంయస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ఆదివాసి చైర్మన్ యాదగిరినాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బంజారా, ఆదివాసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం, మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాబిషేకం చేసి మాట్లాడారు. ఈనెల 27న శాసనసభలో భారత రాజ్యాంగంలో 8 షెడ్యూల్‌లో చేర్చాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపడం సంతోషకరమైన విషయమన్నారు.



రాష్ట్రంలో 40 లక్షల మంది దేశంలో 15 కోట్ల మంది గిరిజనులు మాట్లాడే భాషను ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో తీర్మానించటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రునాయక్, చాంగుబాయి, బాలరాజునాయక్, మంగ్లు నాయక్, చందర్‌నాయక్, సంతోష్‌నాయక్, లాల్‌సింగ్‌నాయక్, సుభాష్ జాదవ్, రాజునాయక్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలకేంద్రం నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు వరకు చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఏపీడీ వామన్‌రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్‌తో కలిసి శు క్రవారం పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మించాలని వామన్‌రావు కాంట్రాక్టర్‌కు సూచించారు. వారి వెంట ఎంపీడీఓ గంగాధర్, ఏపీఓ శివకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్, నాయకులు రాములురాథోడ్ తదితరులున్నారు.

# ఇజిఎస్ నిధులతో సిసిరోడ్డు పనులు ప్రారంభం





**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** మహ్మద్‌నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల తుంకిపల్లితాండాలో 10 లక్షల రూపాయల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు పనులను మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామస్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎసీ సెల్ ఉపాధ్యక్షుడు లోక్యానాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి రాములు, లింగాల రాఘవేంధర్, దూప్‌సింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**బంజపల్లి గ్రామంలో..** నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల నుండి ఈద్గా వరకు శుక్రవారం సీసీరోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం వలన గ్రామస్థులకు వర్షాకాలం బురద సమస్య తీరుతుందని, దీంతోపాటు వాహనదారులకు ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. రోడ్డు నిర్మాణంతో సమస్యలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వామన్ రావు, ఎంపిడిఒగంగాధర్, ఎపిఒ శివకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ డబ్బులు కాజేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలి

## దుబాస్ రాములు



**ప్రజాపక్షం / బాన్సువాడ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యానికి బోనస్ డబ్బులు అందజేస్తుంటే కోటగిరికి చెందిన అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, బిజెపి పార్టీకి చెందిన నాయకుడు 20 లక్షల వరకు బోనస్ డబ్బులు కాజేశారని సంబంధిత అధికారులు పూర్తిస్తాయిలో విచారణ జరిపి వారిపై చర్యలుచేపట్టాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు దర రాక ఓ పక్క ఇబ్బందులు ఎదుర్కొంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండేందుకు బోనస్ అందిస్తుంటే కొంతమంది అక్రమార్కులు రైతులకు అందాల్సిన బోనస్ డబ్బు లను కాజేయడం అన్యాయమని, డబ్బులు కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివాజీ, నాగరాజు, వెంకటి, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.